సైక్లింగ్ శరీరానికి, పర్యావరణానికి ఎంతో మేలు : జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు ప్రతీ ఆదివారం సండే ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సైకిల్ ర్యాలి ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనమందరి జీవన శైలిలో ప్రతిరోజూ ఎక్కువగా మోటార్ సైకిల్స్ కార్లలో ప్రయాణించడం జరుగుతుందని, ఆధునిక సౌకర్యాలతో జీవనం సాగిస్తు న్నప్పటికీ, శారీరక చురుకుదనం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఎస్పీ గారు తెలిపారు. మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం,

ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ప్రస్తుత కాలంలో అత్యంత ముఖ్యమని అందులో భాగంగా తమ దైనందిన జీవనశైలిలో కొంత సమయం సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సైక్లింగ్ సాధారణ ఆరోగ్యపరిరక్షణ కోసం ఒక సరళమైన, సురక్షితమైన మార్గమని, ఇది కేవలం శరీరానికి మేలు చేయడం మాత్రమే కాక, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది ప్రతి రోజు విధి నిర్వహణలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం తప్పనిసరని కావున సైక్లింగ్ ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం, ఆరోగ్యాన్ని కాపాడుకొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ సైకిల్ ర్యాలీ లో ఏఆర్ డిఎస్పి థామస్ రెడ్డి, ఆర్ఐ లు రాంబాబు, నాయుడు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని పెద బుడ్డిడి గ్రామంలో గల తెలగ వీదికి చెందిన బాలగణేష్ యూత్ కమిటీ సభ్యులు వినాయక చవితి పంచమ రాత్రి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో సుమారు 700 మంది భక్తులు వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని కమిటీ సభ్యులు తెలియజేసారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమం ఆద్యాంతం మహిళా భక్తులతో కొనసాగడం విశేషం. గతంలో మునిపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది అధిక సంఖ్యలో ఈ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని కమిటీ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బలిమి వెంకటరమణ, బలిమి రాజేష్ కుమార్ పడాల శంకరరావు విక్రం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - బెలగాం : జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి, ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ అంకిత సురాన, ఐపిఎస్ ఆదేశాల మేరకు, పార్వతీపురం శక్తి టీమ్స్ పోలీస్ అధికారులు, సిబ్బంది బెలగాం, చాకలి బెలగాంలో గల పలు హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో

చట్టాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డయల్ 112 సేవలపై వి అవగాహన కల్పించారు. జిల్లాలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి శక్తి టీం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోందని తెలియచేస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని తన యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేసుకుని అందులో ఉండే 11 ఫ్యూచర్స్ పై అవగాహన చేసుకుని ఆపద సమయంలో శక్తి యాప్ ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పార్వతీపురం శక్తి టీం ఇంచార్జ్ ఎఎస్ఐ లెంక శ్రీనివాస రావు, మహిళా కానిస్టేబుళ్లు నిర్మల, పద్మ, శక్తి టీం 1 2 సిబ్బంది పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలు విరమించుకోవాలి

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : పట్టణంలోని మద్దాలవారివీధిని, (బొగ్గులవీధి మాస్టర్ ప్లాన్ రోడ్డు నుండి ప్రతిపాదనలు విరమించుకోవాలని పట్టణ పౌరు సంక్షేమ సంఘం కార్యదర్శి పాకల సన్యాసిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిపాదనము అధికారులు విరమించుకోవాలని ప్రజలు అభ్యంతరం తెలిపిన వినతి పత్రాన్ని మున్సిపల్ అధికారులకు అందచేయడం జరిగిందన్నారు. పార్వతీపురం మున్సిపాలిటీ ప్రస్తుత 25.వ.వార్డ్ 13.వ.సచివాలయం మద్దాలవారివీధి బొగ్గులవీధిని మాస్టర్ ప్లాన్ రోడ్డు నుండి 2041 ప్రతిపాదనలు విరమించుకోవాలని ఈ వీధి సుమారు 400 మీటర్ల వైశాల్యం 20 అడుగుల రోడ్డు అని ఈ వీధిలో అందరు కూడా కులవృత్తులు చేతివృత్తులు రోజువారి కూలిపనులు చేసుకుంటూ కుటుంబ పోషణ చేసుకుంటూ జీవిస్తున్నారని ఆ ప్రతిపాదన అమలు అయితే వీధిలో సగానికి పైగా ఇల్లులు ఉండవని కమర్షియల్ జోన్ గా మారి పన్నులు పెరుగుతాయని పెరిగిన పన్నులపై ప్రతి సంవత్సరము మార్కెట్ వేల్యూ పై 15% శాతం మరలటాక్సులు పెరుగుతాయని ఇబ్బందులన్నీ ఉన్నాయని కావున ప్రతిపాదనను విరమించుకోవాలని కోరారు.

పీఎంపీలకు సీపీఆర్‌పై అవగాహన

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రధమచికిత్సలు అందించే పీఎంపీలు బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై శిక్షణ పొంది ఉండాలని అభయ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ బూరి అనిల్ కుమార్, డాక్టర్ శివ మీసాల క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ దినేష్ కుమార్ ఆర్ఎమ్ఓలు అన్నారు.ఆదివారం స్థానిక టీవీఆర్ గ్రాండ్ మీటింగ్ హాల్లో

కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్)విజయనగరం, పార్వతీపురం జిల్లాల ఆధ్వర్యంలో డాక్టర్ బూరి అనిల్ కుమార్ సౌజన్యంతో బీఎల్ఎస్, సీపీఆర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో వైద్యులు మాట్లాడుతూ పల్లెల్లో ఎవరికీ ఏ అనారోగ్యం వచ్చిన మొట్టమొదటిగా కలిసేది పీఎంపీ లనే నని పీఎంపీ ఎవరికైనా హార్ట్ ఎటాక్ వచ్చినప్పుడు వెంటనే వారి ప్రాణాలను కాపాడుటకు సీపీఆర్ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందని బేసిక్ లైఫ్ సపోర్ట్‌లో సీపీఆర్ ప్రాధాన్యతగురించి వివరించారు. అత్యవసర సమయంలో పీఎంపీలు అందించే ప్రథమ చికిత్సల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం, జిల్లా కార్యదర్శి ఎస్.గోపాల్ నాయుడు, కోశాధికారి తులసీదాస్ సహాయ కార్యదర్శి బీవీ రమణ సభ్యులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా నినాదంతో సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర - వీరఘట్టం : పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాలతో ఫిట్ ఇండియా నినాదంతో ఎస్సై జి.కళాధర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం వీరఘట్టంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు, పోలీస్ సిబ్బంది ఎప్పుడు ఫిట్ గా ఉండాలని ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఉంటే ఆరోగ్య సమస్యలు దరి చేరవని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ పుట్టినరోజును పురస్కరించుకుని జియ్యమ్మ వలస మండల కేంద్రంలో సత్య సాయిబాబా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు సత్యసాయి భజన మండలి కన్వీనర్ నాగరాజు ఆధ్వర్యంలో హాస్పిటల్ కాలనీలో పిల్లలచే వారి తల్లిదండ్రులకు పాద పూజలు చేయిస్తూ తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవాలు అనేది ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలని పిల్లలకు ఆయన హిత బోధ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కర్రి ధర్మారావు సత్యసాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చు

కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్‌లో నమోదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమ వారం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారులు మీకోసం డాట్ ఏపీ డాట్ జిఓవి డాట్ ఇన్) వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించిన సమాచారం తెలుసుకొనుటకు 1100(డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

రావుపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర - గరుగుబిల్లి : మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని దేవు పాత్రుని చెరువు గట్టుపై ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు ప్రముఖ కార్డియాల జిస్ట్ డాక్టర్ గుల్ల సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. చెరువుగట్టుకు ఇరువైపులా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్‌తో పాటు, గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతడ మహేశ్వరరావు, డాక్టర్ గుల్ల రామ్ నరేష్, గుల్ల కాశి నాయుడు తదితరులు మొక్కలు నాటారు. ఈ మేరకు రహదారికి ఇరువైపులా దాదాపు 450 మొక్కలను నాటడం జరిగిందని డాక్టర్ సూర్య ప్రకాష్ తెలిపారు. అదేవిధంగా రెండో విడత మరి కొంతమేర మొక్కలు నాటడం జరుగుతుందని పేర్కొన్నారు. నాటిన మొక్కలు పాడవ్వ కుండా ఉండేలా గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు, తదితరులను కోరారు. దేవుపాత్రుని చెరువు గట్టుపై రహదారికి ఇరువైపులా డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ ఆధ్వర్యం లో జరిగిన మొక్కలు నాటే కార్య క్రమంలో, డాక్టర్ గుల్ల రామ్ నరేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్, మాజీ సర్పంచ్ గుల్ల కాశి నాయుడు, బొబ్బిలి శంకర్రావు, ఆశయ హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు పూర్తి సహకారం అందించాల్సిన బాధ్యత మీదే

నూతన కార్యవర్గానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జగదీశ్వరి ఆదేశం

విశాలాంధ్ర - కురుపాం : మండలంలో గల సహకార వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా అర్హులైన రైతులకు పూర్తి సహకారం అందించాలని ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి ఆదేశించారు. ఆదివారం చినమేరంగి బీజేపురం పిఎసిఎస్‌ల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ పరపతి సంఘాల ద్వారా రైతులకు ఇస్తున్న ప్రతి సంక్షేమ పథకము ప్రతి రైతుకు పార్టీలకు అతీతంగా చేరవేసే బాధ్యత నూతన కార్యవర్గానికేనని ఆమె అన్నారు. ఏప సంక్షేమ పథకం వచ్చింది దీని పరిస్థితిని కమిటీకి తెలియజేసి సంక్షేమ పలాలు రైతులకు అందేలా చేయాల్సిన బాధ్యత సీఈవోలదేనని ఆమె అన్నారు అయితే చినమేరంగి పిఎసిఎస్ చైర్మన్‌గా రెడ్డి బలరామ స్వామి నాయుడు మరో ఇద్దరు కమిటీ సభ్యులతోనూ ప్రమాణ స్వీకారం ఆమె చేయించారు అదేవిధంగా బీజేపురం పిఎసిఎస్ అధ్యక్షులుగా నియమితులైన గంట సోమల

మాస్టారుతో పాటు కమిటీ సభ్యుల చేత ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొంగు సురేష్ అరకు పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ రావాడ వట్టిగడ్డ ప్రాజెక్టుమిటీ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు మండల టిడిపి అధ్యక్షులు జోగి బుజంగరావు లంక గోపాలం దాసరి రామారావు నాయుడు తెలుగు మహిళా అధ్యక్షురాలు రాగాల అప్పలకొండ బొత్స యాకోబు వల్ల రాంబాబు బొత్స ప్రకాష్ గురాణ శ్రీరామ మూర్తి నాయుడు పిఎసిఎస్ సీఈవోలు సామల పోలిరాజు తిరుపతిరావు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ హాజరుపై విచారణ పేరుతో కాలయాపన సరికాదు

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు

విశాలాంధ్ర - పాడేరు న్యూస్ : పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశుసంవర్ధక శాఖ అధికారులు విధులకు హాజరుకాకుండా మొబైల్ వీడియోస్‌తో వినూత్న పద్ధతిలో ముఖ హాజరు విషయంపై అధికారులు దృష్టికి వెల్లిన సంగతి విధితమే కానీ వాటిపై నేటి వరకు విచారణ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని, ఇంత జరిగినా కూడా కనీస చర్యలు ఆంతర్యం ఏమిటని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మణరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న ఓ ఈ కిలారి రాజేష్,

హెచ్ ఆర్ రవితేజ అనేక నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేలాది రూపాయలు వసూలు చేస్తూ, డబ్బుకు ఆశపడి 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పని చేస్తున్న వారికి ఏ కారణం లేకుండా డ్యూటీ నుండి మానిపించి డబ్బులు ఎవరు ఎక్కువ ఇస్తే వారికి ఉద్యోగాలు ఇప్పిస్తున్న రాజేష్ రవితేజలపై ఆ సంస్థ యజమాన్యం చర్యలు నేటి వరకు తీసుకోవటం లేదని డిమాండ్ చేశారు.

అడప వలస గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించాలి

పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : మండలంలోని సాగర పంచాయతీ అడప వలస గ్రామంలో పీసా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అడప వలస గ్రామంలో ప్రధాన రోడ్డు, సీసీ రోడ్డు నుంచి అంగన్వాడి వరకు సుమారు 300 మీటర్ల వరకు సిసి రోడ్డు లేక అంగన్వాడి వెళ్లే చిన్నారులు, గ్రామస్తులు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆ మార్గాన చిన్నారులతోపాటు గ్రామస్తులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని దీంతో ఇరువైపులా పెరిగిపోయిన పిచ్చి మొక్కలను పిసాకమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం చేసామన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు హరి, శ్రీకాంత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

జీ.కే వీధిలో మహానేత వైయస్సార్ 16వ వర్ధంతి వేడుకలకు ఏర్పాటు

విశాలాంధ్ర - జీకే విధి : గూడెం కొత్త వీధి మండలంలోని 2వ తేదీన మంగళవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి మహానేత డా"వైయస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని జీ.కే వీధి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ తెలిపారు. మండల వైసీపీ శ్రేణులు కార్యకర్తలు వివిధ పదవులలో ఉన్న ముఖ్య నేతలు అభిమానులు వర్ధంతి వేడుకకు మండలంలో గల ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాష్ట్ర జిల్లా, నియోజకవర్గం అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ మండల ఉపాధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు,మండల ప్రధాన కార్యదర్శులు, మండల కార్యదర్శులు, మండల కార్యవర్గ సభ్యులు, అన్నీ పంచాయితీల పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు హాజరుకావాలని ఆయన కోరారు.

వరద బాధితులకు నిత్యవసర వస్తువులు అందించి ఆదుకోవాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని వరద బాధితులకు నిత్యావసర వస్తువులను అందించి ఆదుకోవాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వరద నీటిలో నిరసన చేపట్టారు. శ్రీ రామగిరి, చొక్కనపల్లి గ్రామస్థులు వరద నీటిలో నిలబడి ప్రభుత్వం తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని, తక్షణమే నిత్యావసర వస్తువులు అందజేయాలని నినాదాలు చేశారు. గత పది రోజులుగా తమ గ్రామాలు వరదలో నీట మునిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నా పట్టించుకునే వారే లేరని తమ ఆవేదన వ్యక్తం చేశారు. రంపచోడవరం శాసన సభ్యురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వరదలు వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా, తమ గోడును పట్టించుకోవడంలేదని, కనీసం పరామర్శించడానికి రాలేదని, వరద బాధిత ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి పంచాయతీ సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, తోడం రాజు,సోడే మల్లయ్య, గొర్రె బిక్షం, ఆత్మకూరు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రేపే మెగా రక్తదాన వైద్య శిబిరం

విశాలాంధ్ర - చింతపల్లి : స్థానిక రహదారులు భవనములు శాఖ (ఆర్అండ్‌బి) ఆవరణలో ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో మంగళవారం నిర్వహించ తలపెట్టిన మెగా రక్తదాన వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జనసేన పార్టీ నాయకుడు సుర్ల వీరేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఫస్ట్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో స్థానిక ఆర్ అండ్ బి కార్యాలయ ఆవరణలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాతలకు ఏడాది పాటు లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించబడునని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

రంపచోడవరం జిల్లా కోసం రోడ్డెక్కిన గిరిజనం

విశాలాంధ్ర - రంపచోడవరం : రంపచోడవరం నియోజకవర్గం ను రాజమండ్రి జిల్లాలో కలపడం వల్ల తమ గిరిజన ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది అని తమకు రావలసిన నిధులు పక్కదారి పట్టే అవకాశం ఉందని ఒకవేళ పరిపాలన సౌలభ్యం కోసం తప్పనిసరి పరిస్థితులు లో కలపాలనుకుంటే రంపచోడవరం నే జిల్లా గా ప్రకటించాలని కోరుతూ ఆదివారం ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీ ల ప్రతినిధులు రంపచోడవరం ప్రధాన వీదులలో భారీ ర్యాలీ చేపట్టాయి. రాజమండ్రి వద్దు రంపచోడవరం ముద్దు అంటూ స్లోగన్ ల తో రంపచోడవరం మారు మోగింది. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో స్టేట్ బ్యాంకు ఎదుట భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజమండ్రి కేంద్రం గా జిల్లా ఏర్పాటు చేస్తే జరిగే కష్ట నష్టాలు గురించి వివరించారు. అనంతరం రంపచోడవరంని జిల్లాగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బంధం శ్రీదేవి, ఆదివాసి చైతన్య వేదిక అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి, రంపచోడవరం జిల్లా సాధన సమితి కన్వీనర్ బాలు అక్కిస, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం నాయకురాలు మట్ల వాణిశ్రీ, భారత ఆదివాసీ పార్టీ ప్రతినిధి మద్దెటి అంజిరెడ్డి, కింటుకూరు లక్ష్మణరావు, వైసీపీ నాయకులు రామకృష్ణ దొర, గంగవరం జడ్పీటీసీ బేబీ, కొండ మొదలు సర్పంచ్ వేట్ల విజయ, వాల్మీకి సంఘం నాయకులు గొర్లె నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యావసరాలు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : శబరి గోదావరి నదుల వరదల వలన రాకపోకలు బంద్ అయి గత 48 గంటలుగా మండలం జలదిగ్బంధలో చిక్కుకున్న అన్ని గ్రామాల వరద బాధితులకు నిత్యావసరాలు, వైద్యసదుపాయలు తక్షణమే ఏర్పాటు చేయవలసిందిగా మండల టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మండల తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోతెలుగుదేశం బృందం ఆచంట శ్రీనివాస జెడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి, బొర్రా నరసింహారావు, బీరక ప్రకాశరావు పాల్గొన్నారు.

అంజలి శనివారం ప్రధాన రహదారి నాడు.. నేడు

విశాలాంధ్ర - చింతపల్లి : అంజలి శనివారం పంచాయతీ ప్రజల రహదారి కల స్వాతంత్ర్య అనంతరం 78 ఏళ్ల తర్వాత సాకారం అయిందని ఆ పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు, వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ తరతరాలుగా తమ పంచాయితీని పట్టి పీడిస్తున్న ప్రధాన రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించిందన్నారు. పంచాయితీ రాజ్ జే ఈ బాలకిషోర్ చొరవతో ఈ రహదారి నిర్మాణ పనులు వేగం పుంజుకుని పూర్తి అయిందన్నారు. గత ఏడాది వరకు వర్షం కురిస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ఈ పంచాయతీ ప్రజలు ప్రతిసారి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేసి రహదారి సమస్య పరిష్కరించాలని వినతులు సమర్పించినప్పటికీ పరిష్కారానికి నోచుకోని ఈ రహదారి వర్షాకాలంలో కోతకు గురవుతూ వాహన దారులకే గాక, పాదాచారులకు సైతం ప్రత్యక్ష నరకాన్ని చూపేదన్నారు. అటువంటి ఈ రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ జేఈ ప్రత్యేక చొరవ చూపడంతో ఎట్టకేలకు రహదారి నిర్మాణ పనులు నిరాటంకంగా పూర్తి కావడంతో ఆ పంచాయతీ ప్రజల ప్రధాన రహదారి కల సాకారం అయ్యిందన్నారు. గతంలోనూ తారు రోడ్డు నిర్మాణ పనులకు వేసిన ముడి సరుకు వర్షాల వలన నాడు కోతకు గురవుతూ గుత్తేదారులు ఇబ్బందులు పడిన సందర్భాలు లేకపో లేదన్నారు. అటువంటి వాటన్నింటిని అధిగమించి నేడు బాలకిషోర్ పనులు పూర్తయ్యే వరకు దగ్గరుండి పర్యవేక్షించడంతో రహదారి నిర్మాణ పనులు పూర్తయి తారు రోడ్డుగా తళ తళలాడుతూ వాహనదారులు, ప్రయాణికులు, పాదాచారులు, ఆ పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనాలు

విశాలాంధ్ర - చింతపల్లి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహాలు గడచిన నాలుగైదు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ సందర్భంగా ఐదవ రోజైన ఆదివారం మండలంలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రంలోని పురవీధులలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, డిజె సౌండ్ నడుమ భక్తులు నృత్యాలు చేస్తూ గ్రామంలో భారీగా ఊరేగించి నిమజ్జన కార్యక్రమాన్ని నిరాటంకంగా పూర్తి చేశారు.

అంజలి శనివారంలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

వినాయక లడ్డూను వేలం పాటలో 47, 216/- దక్కించుకున్న కిముడు కోటేశ్వరరావు, ఈశ్వరమ్మ దంపతులు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని మారుమూల పంచాయతీ అయిన అంజలి శనివారం పంచాయతీ కేంద్రంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయకునికి ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహం వద్ద ఉంచిన లడ్డూను వేలంపాట నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామస్తులు కిముడు కోటేశ్వరరావు, ఈశ్వరమ్మ దంపతులు లడ్డూను 47, 216/- రూపాయలకు దక్కించుకున్నారు. గ్రామంలో

ప్రతిఏటా వినాయక ఉత్సవాల సందర్భంగా అంజలి శనివారం గ్రామస్తుడు, చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడి అధ్యాపకుడు శివకుమార్ గ్రామస్తులతో కలసి భక్తిశ్రద్ధలతో గణనాధుని పర్వదినం సందర్భంగా లడ్డును స్పాన్సర్ చేశారు. అదే క్రమంలో యువతకు టీ షర్టు అందజేశారు. ఈ సందర్భంగా వినాయ కుని విగ్రహాన్ని గ్రామస్తులందరి సహకారంతో ఊరేగింపు చేసి ఘనంగా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు. గ్రామానికి అన్ని విధాల సహకరిస్తూ గ్రామస్తులతో పర్వదినాలను ఉత్సాహ వాతావరణంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండల వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, మాజీ సర్పంచ్ కిముడు బెన్నలింగం, విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణ రావు, బాబురావు, గ్రామ పెద్దలు కిముడు పరమేశ్వర రావు, యువకులు సంతోష్, ఉదయ్, హరీష్ అధిక సంఖ్యలో గ్రామస్తులు గ్రామ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమాన్ని ఊరేగింపుగా నిమజ్జనం చేశారు.

ఘనంగా 5వ రోజు వినాయకుని పూజలు

విశాలాంధ్ర - బలిజిపేట : మండల కేంద్రంలో పలగర గ్రామం కొట్టిశ కాలనీలో 5వ రోజు ఘనంగా పూజలు చేశారు. వావిలిపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో యువకులు వల్లూరు అజయ్ కుమార్ వావిలిపల్లి జగదీష్ పాలవలస రాంబాబు చంద్రశేఖర్ పాలవలస నారాయణరావు వినాయకుని కమిటీ యువకులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు సాంస్కృతి కార్యక్రమాలు అయినా ముగ్గుల పోటీలు ఆటల పోటీలు చిన్నపిల్లలకు అక్షరాభ్యాసన కార్యక్రమం చేసిరి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.

కూటమి ప్రభుత్వంతోనే మత్స్యకారుల అభివృద్ధి

విశాలాంధ్ర - పాచిపెంట : కోటమ్మ ప్రభుత్వముతోనే అభివృద్ధి సాధ్యమని మత్స్యకారుల అభివృద్ధికి కోటము ప్రభుత్వమే పనిచేస్తుందని మానవత్వాన్ని మంటగలిపి శవ రాజకీయం చేయడం ఎంపీపీ ప్రమీలకు సమంజసం కాదని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్య నారాయణ మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్ అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దగెడ్డ జలాశయంలో చేపలు వేటకు వెళ్లి జన్ని బాలరాజు ప్రమాదవశాత్తు గల్లంతై మృతి చెందడం దురదృష్ట కరమన్నారు. వారి కుటుబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా మంత్రి గుమ్మడి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా చూస్తామని కుటుంబానికి హామీ ఇచ్చినట్టు సూర్యనారాయణ యుగంధర్ స్పష్టం చేశారు. మత్స్యకారుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వమే విస్మరించిందని ఆ విషయం

మర్చిపోయి ఎంపీపీ బి.ప్రమీల ప్రెస్ నోట్ రిలీజ్ హాస్యాస్పదంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్లలో మత్స్యకారుల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందో, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందో చెప్పాలని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్య నారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గూడెపు యుగంధర్ డిమాండ్ చేశారు. మత్స్యకారుల అభివృద్ధికి కనీసం చేప పిల్లలను కూడా జలాశయాల్లో గత వైసిపి ప్రభుత్వం విడిచిపెట్టలేదని వారు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని అదే రీతిలో సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తి స్థాయిలో అందిస్తున్నామని అన్నారు. గడిచిన ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసి వారి సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో విస్మరించింది గతంలో వైసిపి ప్రభుత్వమే అని గుర్తు చేశారు. గతంలో పెద్ద గెడ్డ జలాశయంలో ప్రమోదవశాత్తుపడి గల్లంతై మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం ఏమి ఆదుకున్నారో చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నియోజవర్గంలో పూర్తిస్థాయిలో అన్ని రంగాల్లోఅభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక శవ రాజకీయాలు చేస్తున్నారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, పిఎసిఎ సి ఎస్ అధ్యక్షులుమాదిరెడ్డి మజ్జారావు, కేసలి గ్రామ టిడిపి అధ్యక్షులు ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులు సహనం కోల్పోక ముందే ఆదుకోవాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలం లోని వరద బాధితుల సమస్యలపై స్థానిక మండలం తహసీల్దార్ ని కలిసి వరదల సమస్య లతో కూడిన వినతి పత్రం ఆదివారం వైసిపి మండల నాయకులు అందించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ వరద బాధితులు అంటే కూటమి ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు. వరద బాధిత ప్రజలు సహనం కోల్పోక ముందే బాధితులను ఆదుకోవాలనివై సిపి నాయకులు డిమాండ్ చేశారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులు తక్షణమే అందించాలని అధికారులను కోరారు. వైయస్సార్సీపి ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజా సమస్యల కోసం పోరాటం చేయటం లో ముందుంటుందని వారన్నారు. గడచిన వారం రోజుల నుంచి శబరి గోదావరి వరదలు పోటెత్తి, మండల కేంద్రానికి రాకపోకలు అంతరాయం కలగటం తో పలు గ్రామలైన వడ్డీ గూడెం, వడ్డుగూడెం కాలనీ శ్రీరామగిరి, సీతంపేట చింతరేపల్లి, గుండుగూడెం పత్తిపాక,రామవరం, మారుమూల ప్రాంతాలు పోచవారం, కొల్లూరు, గొందురు తదితర గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకొని వ్యవసాయ కూలి పనులు లేక తినడానికి తిండి లేక మండల

కేంద్రానికి రాలేక నానా అవస్థలు పడతున్నారనీ. వరద బాధితులను పట్టించుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం కనపడుతుందని వైసిపి మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య పాడేరు జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం గోదావరి సుమారు 50 అడుగులకు చేరువలో మూడవ ప్రమాద హెచ్చరిక కు దగ్గరలో ఉన్న దంటు ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం వరద బాధితులను పట్టించుకోవడంలేదని వారి బాధలు వర్ణాతీతమన్నారు. ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వానికి వరద బాధితులపై జాలి దయ కరుణ కలగకపోవడం బాధాకరమని వాపోయారు.గత ప్రభుత్వ హయాంలో నలభై ఐదు అడుగుల మేర వరదలు వచ్చినప్పుడు మండలంలోని వరద బాధితులను ఆదుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో సాధ్యమైనప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో వరద బాధితులను ఎందుకు ఆదుకోలేక పోతున్నారో ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నాయకులు వరద బాధితులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల క్రితం వచ్చిన వరదలకు మండలంలో కొన్నిచోట్ల మాత్రమే నిత్యవసర సరుకులు ఇచ్చారని అవి అరకొర ఇచ్చారని ఎద్దేవా చేశారు. గోదావరి పట్టిన ఇల్లల వరకే నిత్యవసర సరుకులు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సబబు ఆత్మ పరిశీలన చేసుకోవాలని వారన్నారు. గత ప్రభుత్వ హయాంలో వరదలు వచ్చినప్పుడు కార్డుతో సంబంధం లేకుండా, పెళ్లయి కార్డు లేకున్నా కుటుంబంగా పరిగణించి నిత్యవసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందించిన ఘనత ప్రస్తుత ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వైసిపి ప్రభుత్వానిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణ రాజుపేటఉప సర్పంచ్ ముంజుపు రాము, మండలం నాయకులు వద్దాణపు రాజారావు, మోడెమ్ నరేష్, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు రాజుపేట కార్యకర్తలు జొన్నాడ నాగేశ్వరరావు కోట్ల సత్యనారాయణ, గణిత్రి రామకృష్ణ గూటాల ఫణీంద్ర ముత్యాల శ్రీరామ్ గూటాల ముత్యాల రావు సుధాకర్ పెట్ట వెంకన్న పాల్గొన్నారు.

ఉత్కళ నిర్మాణ శైలి అద్భుతం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : ఉత్కళ నిర్మాణ శైలి అద్భుతం అని ఎమ్మెల్యే విజయచంద్ర కొని యాడారు. లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ ప్రతినిధుల జాతీయ సదస్సులో భాగంగా చారిత్రక, వారసత్వ, ఆధ్యాత్మిక క్షేత్రాలైన లింగరాజ స్వామి ఆలయం, పూరీ జగన్నాథ్ మందిరం, కోణార్క్ సూర్య దేవాలయాన్ని ఆయన సహచర సభ్యులతో కలిసి సందర్శించారు.సాగర ఘోషలా నామ స్మరణతోనే భక్తుని మనస్సును తాకే జగన్నాథుని భక్తి భావం ఎంతో సంతృప్తి, ఆనందాన్ని అందించిందని తెలిపారు.

జీసీసీని బలోపేతం చేయండి

గిరిజన సంక్షేమ కార్యదర్శిని కోరిన మాజీ ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : రాష్ట్రంలో ఉన్న జీసీసీలను బలోపేతం చేసి గిరిజనులకు మరింత చేయూత నివ్వాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శిని ఎమ్ఎమ్ నాయక్‌ను నాగూరు రంపచోడవరం మాజీ ఎమ్మెల్యేలు నిమ్మజ జయరాజ్ కెకెవివివి సత్యనారాయణ రెడ్డి కోరారు. ఈ విషయమై ప్రభుత్వ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు.

ఇందులో వారు పొందుపరచిన ముఖ్య అంశాలు

గిరిజనులకు జిసిసిలలో జిఎస్‌టీ మినహాయింపు ఇవ్వాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డీఆర్ డిపోలు గోడౌన్లు శిదిలావస్థకు చేరుకున్నాయి. కనుక నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలి.డీఆర్ డిపోలలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి. జిసిసి ద్వారా గిరిజన రైతులకు రుణాలు ఇచ్చే విషయం సులభతరం చేయాలి. 1996 నుండి ఇప్పటి వరకు జిసిసిలలో పనిచేసి మరణించిన ఉద్యోగుల కారుణ్య నియామకాలు చేపట్టాలి. ఇదే విదంగా మరికొన్ని సమస్యలు గిరిజన సంక్షేమ ప్రభుత్వ కార్యదర్శి వద్ద ప్రస్థావించి పూర్తిస్థాయి పరిస్కారం చూపాలని ఆయనను కోరారు.

వరద ముప్పు గ్రామాల్లో టీడీపీ బృందం పర్యటన

బాధిత గ్రామానికి నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర - చింతూరు : మండలంలోని వరద ముంపునకు గురైన ఏజీ కోడేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ బృందం ఆదివారం సాయంత్రం పర్యటించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి మఠం భాస్కర్ ఆదేశాల మేరకు, చింతూరు మండల అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ సూచన మేరకు, తెలుగుదేశం నాయకులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారికి నిత్యవసర సరుకుల సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి చేతులమీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. చింతూరు నుంచి నిత్యావసర సరుకులు తీసుకొని, నాటు పడవలో ఏజి కోడేరు ఒడ్డు గుంపుకి చేరుకొని వారికి బియ్యం, పప్పు నూనె ఉల్లిపాయలు, బంగాళదుంపలను, అందజేశారు. అనంతరం టీడిపి కార్యకర్త గ్రామశాఖ కార్యదర్శి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఆయనను నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఎండి ఎండి జహంగీర్ మంగవేణి,జానీ రియాజ్, సల్మాన్ రాజు, వెంకటేశ్వరావు, కూర బాబురావు, జబ్బర్ వెంకటేశ్వరరావు జాఫర్, ప్రసంగి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుని నిమజ్జనం వేడుకలు

విశాలాంధ్ర - జీకే వీధి : మండలంలోని సంకాడ పంచాయతీ చినజడుమూరులో వర సిద్ధి వినాయకుని లడ్డు పాటను 30000 వేల రూపాయలకు గ్రామానికి చెందిన దేశగిరి లింగమూర్తి కుటుంబం సొంతం చేసుకున్నారు. లడ్డు ప్రసాదంలో వినాయకుని లడ్డు ప్రసాదం ఎంతో ప్రాముఖ్యత కూడినదని,సకల సంపద ఆరోగ్యాలు కలుగుతాయి కనుక లడ్డు పాటను పాడుకున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని అనేక ఆటల పోటీల నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనం జరిపించారు. ఈ కార్యక్రమంలో సంకాడ పంచాయతీ తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, మామిడి నాగేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలకొండ శిష్టకరణ సంక్షేమ సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - పాలకొండ : పాలకొండ పట్టణ శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా భాసూరు శ్రీధర్, సాహిని శ్రీనివాసరావుల ను ఆదివారం శ్రీ సనారి వారి మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఐఏఎన్ పట్నాయక్, బికే మూర్తి, ఏవిఆర్.మూర్తి, కెవి రమణమూర్తి ఎన్ను కోవడం జరిగింది వీరితోపాటు గౌరవ సలహాదారులు అలాగే న్యాయ సలహాదారులు సహకారదర్శులను ఉపాధ్యక్షులను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులుగా నలుగురును ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల సందర్భంగా సుమారు 60 మంది బంధుజనులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని అందరి సహాయ సహకారాలతో జాతీయస్థాయిలో ఓబిసి సాధన కోసం ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గొడబ విజయభాస్కర్ పక్కి శివప్రసాదరావు సదాశివుని రుద్ర కోటేశ్వరరావు పాలవలస రమేష్ కుమార్ శివబాల లక్నాపురం మురళీకృష్ణ కొండదాడి రాజేష్ కొండదాడి రవి, కాంతారావు నిరోష్ ఎస్‌కే బుజ్జి పాలవలస రమేష్ (విశ్రాంత విఆర్వో) జగదీష్ మాస్టారు భీమ శంకరరావు మాస్టారు కుప్పన్నగారి రాజేష్, బలివాడ బాబురావు బిఎస్ఎన్ఎల్ రాజు కొట్టిస రాజశేఖర్ పాలవలస కృష్ణకుమార్ మండకురిటి కాశీ ప్రసాద్అనేకమంది బంధుజనులు పాల్గొన్నారు.